నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 259 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 8 ఆదివారం,డిసెంబర్,2024 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## మౌలిక వసతుల కల్పనకు కృషి : చైర్ పర్సన్



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 7, (నగరనిజం ) : మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు అన్నారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని పసుమాముల 3 వ వార్డు శ్రీనగర్ కాలనీలో రూ.20 లక్షల రూపాయలతో అండర్ డ్రైనేజీ పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు స్థానిక కౌన్సిలర్ మోతే మనెమ్మ రామలింగంతో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దశలవారీగా అభివృద్ధిలో ముందుకు పోతున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీసీ రోడ్లల్లో, డ్రైనేజీ పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కూడా భాగస్వాములు కావాలని కోరారు. అన్ని వార్డులకు సమాంతరంగా నిధులను కేటాయిస్తున్నట్లు వివరించారు. మున్సిపాలిటీని బ్రహ్మాండంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఛామ సంపూర్ణ విజయశేఖర్ రెడ్డి, 3 వ వార్డు కౌన్సిలర్ మోతే మనెమ్మ రామలింగం, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాలనీ వాసులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

**కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్.**



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7,( నగర నిజం ): మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆదేశాల మేరకు చింతల్ లో ని పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో. బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, డిసెంబర్ 9వ తేదీన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం మరియు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు. హాజరవుతున్న సందర్భంగా. ఈ కార్యక్రమం లో.డివిజన్ నాయకులు కార్యకర్తలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్. బి ఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో. డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన సంఘం నాయకులు,మహిళా నాయకురాళ్లు, సంక్షేమ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకులాలను సందర్శిస్తామంటే భయమెందుకు ?


- అంత సవ్యంగా ఉంటే ప్రతిపక్షాన్ని చూసి ఎందుకు భయం ?
- ప్రజాపాలనలో విద్యార్థినుల సమస్యలు తెలుసుకునే హక్కు లేదా ?
- గురుకులాల సందర్శనను అడ్డుకోవడం సిగ్గుచేటు
- రాష్ట్రంలో ప్రజాపాలన కాదు.. ప్రజా దోపిడీ పాలన
- రాష్ట్రంలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న రేవంత్ సర్కార్
- కాంగ్రెస్ అరాచకాలను, మోసాలను ఎండగడతాం విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉంటాం
- బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు బద్రీనాథ్ గుప్త



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 7 (నగరనిజం) : గురుకులాలలో విద్యార్థులు పడుతున్న సమస్యలను అధ్యయనం చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులను అడ్డుకోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్త మండిపడ్డారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం మంచాల మండల కేంద్రంలోని కస్తూర్భాగాంధీ విద్యాలయాన్ని సందర్శించడానికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను పాఠశాల సిబ్బంది గేట్ దగ్గరే అడ్డుకున్నారు. కొద్దిసేపు గేట్ దగ్గరే కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యువజన విభాగం మండల అధ్యక్షులు బద్రీనాథ్ గుప్త మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్వి గురుకుల బాట కార్యక్రమం చేపట్టిందన్నారు. అందులో భాగంగానే గురుకుల పాఠశాలలను సందర్శించడం జరుగుతుందన్నారు. గురుకులాలను బీఆర్ఎస్ నేతృత్వంలో సందర్శిస్తుంటే ప్రభుత్వానికి భయమెందుకు అవుతుందని ప్రశ్నించారు. ప్రజాపాలనలో విద్యార్థుల సమస్యలు తెలుసుకునే హక్కు కూడా లేదా అని అడ్డుకున్న వారిని ప్రశ్నించారు. అంత సవ్యంగా ఉంటే ప్రతిపక్షాన్ని చూసి ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్లు, విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. గురుకులాల కార్యదర్శిగా పనిచేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల విద్యార్థులకు అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ మరణాలు సంచలనంగా కనబడుతున్న ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు ఎవరికి కూడా సోయిలేకుండా కేవలం వారి సొంత ఆర్థిక ప్రయోజనాల కోసమే తాపత్రాయ పడుతున్నారని మండిపడ్డారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకానికి సరిపడా నిధులు ఇవ్వడం లేదని, తద్వారా కాంట్రాక్టర్లు నాసిరకవు సరుకులను పాఠశాలలకు అందిస్తూ విద్యార్థుల మరణాలకు కారణం అవుతున్నారని విమర్శించారు. వసతి గృహాల్లో సరిపడ మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలోనే గురుకులాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయని తెలిపారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ గురుకులాలను ఆదర్శంగా తీర్చిదిద్దారని అన్నారు. గతంలో పూరి గుడిసెలోని విద్యార్థులను ఎవరెస్ట్ శిఖరానికి ఎక్కించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం దుర్మార్గమన్నారు. అందుకే రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థపై ప్రభుత్వానికి కనీస చిత్తశుద్ధి లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, మోసాలను ఎప్పటికప్పుడు ఎండగడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులపై అక్రమంగా పెట్టిన కేసులను కూడా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేంత వరకు పోరాడుతూనే ఉంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎండీ జానీపాష, నూతనగంటి శేకర్, మహేందర్ యాదవ్, వీరేశ్, ఆవుల ప్రశాంత్ యాదవ్, పున్నం రాము, అమర్ రెడ్డి, శ్రీకాంత్, రావుల ప్రవీణ్, వినయ్, వినోద్, అశోక్, ప్రసాద్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- రూ.2.50 లక్షల ఎల్ఓసి అందజేత



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 7 (నగరనిజం) : సీఎంఆర్ఎఫ్ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఓ వరం అని అన్నారు. యాచారం మండల పరిధిలోని నక్కర్త మేడిపల్లి గ్రామానికి చెందిన గడ్డం రాములు తండ్రి మల్లయ్యకు అనారోగ్య రీత్యా ఆసుపత్రి ఖర్చుల కొరకు మాజీ ఎంపీటీసీ, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే శ్రీశైలం సహకారంతో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సీఎంరిలీఫ్ ఫండ్ కింద రూ.2.50 లక్షల ఎల్ఓసిని బాధిత కుటుంబ సభ్యులకు శనివారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... పేదలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. ఆపద సమయంలో సహాయం కోసం ఎవరు వచ్చినా తలుపులు తెరిచే ఉంటాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు పేదోని పక్షాన ఉంటుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నేరుగా ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ అని అన్నారు. ఎల్ఓసిని బాధిత కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మేడిపల్లి కాంగ్రెస్ నాయకులు బన్నే జంగయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముంత గణేష్, గడ్డం కుమార్, గడ్డం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మూడో మహాసభల సందర్భంగా బైక్ ర్యాలీతో బయలుదేరిన నాయకులు





కుత్బుల్లాపూర్,డిసెంబర్ 7,(నగర నిజం): భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడో మహాసభల సందర్భంగా శనివారం గాజులారామారం డివిజన్ రోడమేస్త్రి నగర్ లో స్థానిక నాయకులతో కలిసి పార్టీ జండా ఆవిష్కరణ చేసి బైక్ ర్యాలీ తో ప్రగతి నగర్ లో జరిగే మహాసభలకు బయలుదేరారు ఈ కార్యక్రమంలో. పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్. పార్టీ నియర్ నాయకులు జి వెంకన్న, సలీం శంకర్, పార్టీ మండల నాయకులు రావుల స్వాతి, పసుల అంజయ్య, ఈ దేవదానం డి కరుణాకర్, జాకీర్ అంబయ్య, భాష మరియు పార్టీ కార్యకర్తలు మల్లారెడ్డి ఆంజనేయులు ముక్తార్, ఆరిఫ నర్సింలు, సాయి ఖలీల్, షఫీ, సద్దాం వజీర్, తదితరులు పాల్గొన్నారు.






## ఢీవైడర్ ను ఢీక్కొని వ్యక్తి మృతి

?



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 7 ( నగరనిజం ) : డివైడర్ ను ఢీక్కొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం మేళ్లబావి గ్రామనికి చెందిన కుమార్, పగిలా లచ్చయ్య ప్రస్తుతం తుర్కయంజాల్లో నివాసముంటున్నారు. పనుల నిమిత్తం వీరు బైక్ పై ఇబ్రహీంపట్నం వచ్చి తిరుగు ప్రయాణంలో ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని చింతపల్లిగూడ ఎక్స్ రోడ్డు దగ్గర రాగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ ను బలంగా ఢీకొంది. ద్విచక్ర వాహనంపై వెనకాల కూర్చున్న లచ్చయ్య తల డివైడర్ కు తాకడంతో అక్కడికక్కడే మృతి చెందగా, కుమార్ కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజా పాలన ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



శేరిలింగంపల్లి /నగరనిజం: మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, యలమంచి ఉదయ్ కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు యలమంచి ఉదయ్ కిరణ్ కాంగ్రెస్ ప్రజా పాలన1 సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మదీనగూడలో శ్రీకృష్ణ యువజన సంఘం, శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన వేడుకల్లో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన, మహిళల భద్రత మరియు పిల్లల రక్షణ నివారణ వంటి కీలకమైన అంశాలపై విద్యార్థులకి దిశ,నిర్దేశం చేశారు . ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల కార్యకర్తలు, యువకులు, వృద్ధులు, పాఠశాల విద్యార్థులు,మహిళలు చురుగ్గా పాల్గొనడం నిజంగా స్ఫూర్తిదాయకమన్నారు.

# మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్‌గా నగేష్ నాయక్ నియామకం పట్ల హర్షం



శేరిలింగంపల్లి /నగరనిజం: .శేరిలింగంపల్లి నియోజక వర్గం మాదాపూర్ డివిజన్ డివిజన్ ప్రెసిడెంట్ గా విద్యాధికుడు, గత ఎన్నికలలో కాంగ్రెస్ కంటేస్టెడ్ కార్పొరేటర్ డి. నగేష్ నాయక్ ను నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, హర్షంవ్యక్తంచేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మాదాపూర్ చంద్ర నాయక్ తండాలో పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తూ శనివారం అభినందన సభ, పాత్రికేయ సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.బి.సి ఛైర్మెన్ జెరిపేట్ జైపాల్ హాజరై నగేష్ నాయక్ ను శాలువా కప్పి సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. అనంతరం జెరిపెట్ జైపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు గా కొనసాగుతూ ఆగస్టు లో మరణించిన డి.సురేష్ నాయక్ ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి, పి. సి. సి ప్రెసిడెంటు మహేష్ కుమార్ గౌడ్ లు పార్టీ కోసం కృషి చేసిన వారి సేవలను తప్పక గుర్తిస్తూ పార్టీ నిర్మాణం లో వారికి కీలక పదవులు ఇవ్వడం ప్రారంభించారు అని వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలిపారు, అధికారంలో లేనపుడు పార్టీకి విశిష్ట సేవలు అందించిన వారి స్ఫూర్తితో వారి సోదరులు నగేష్ నాయక్ కార్పొరేషన్ ఎన్నికలలో మదాపూర్ కార్పొరేటర్ గా నిలబడడం జరిగింది అని ఈ సందర్భంగా తెలియజేసారు. సురేష్ నాయక్ తండ్రి, వారి చిన్నానల నుండి నగేష్ నాయక్ వరకు 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ జెండా వీడ లేదని కాంగ్రెస్ పార్టీ పట్ల వారి కుటుంబం కి ఉన్న విధేయతకు ఇదే నిదర్శనం అని అలాంటి కుటుంబం నుండి వచ్చిన తమ్ముడు నగేష్ నాయక్, సురేష్ నాయక్ సతీమణి డి. లక్ష్మీ ప్రసన్న ల యొక్క సేవలను వినియోగించుకోవడానికి పార్టీ కష్టకాలంలో వెన్నంటి ఉన్న వారికి నేడు అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. సీనియర్ నాయకులు రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ నగేష్ నాయక్ మాదాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ గా నియామకం అవడం అంకిత భావంతో పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కేడర్ కీ ఇస్తున్న ప్రాధాన్యత ను చూసి మేము గర్విస్తున్నాం అని అన్నారు. ఇతర పార్టీలలో ఉన్న నాయకులు కాంగ్రెస్ పార్టీ యే బీద, బడుగు వర్గాల కొండంత అండగా ఉంటుంది, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తో నే సాధ్యం అని మహా సముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీలో ఇతర పార్టీల వారు చేరిన మంచిదేనని కానీ సీనియర్ నాయకులు ఐన వారిని వారి సేవలను తప్పక గుర్తించే విజన్ కాంగ్రెస్ పార్టీదని అన్నారు.విద్యాధికులు, అద్భుత ప్రసంగికులు వారి యుక్తి , శక్తి ని వారి కుటుంబ సభ్యుల ఆవశ్యకత ను గుర్తించి మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ కి క్యాడర్ తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నగేష్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం కోల్పోయిన మా సోదరుడు ఒక ఆశావాద సంకల్పం తో పెద్దలు జేరి పెట్ జైపాల్, పి.సి.సి ప్రతినిధి సత్యంరావు ల ప్రోత్సాహం పార్టీ కార్యకలాపాలలో విరివిగా అవిశ్రాంతంగా పాల్గొనేవారు. పార్టీ కి సేవలు అందించిడం యే ఆయన తొలి ప్రాధాన్యత తరువాతే కుటుంబం అని సురేష్ నాయక్ సతీమణి లక్ష్మి ప్రసన్న అన్నారు. మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రజల సేవలో మా కుటుంబం నుండి నగేష్ నాయక్, సురేష్ నాయక్ వారసత్వాన్ని కొనసాగిస్తాడు అని మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా ప్రజా సేవకీ అంకిత భావంతో పనిచేస్తాడని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. మాదాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా నియామకం అవడానికి సహకరించిన ఎంబిసి ఛైర్మెన్ జెరిపెట్ జైపాల్ , పి. సి. సి ప్రతినిధి సత్యం రావు, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి. జగదీశ్వర్ గౌడ్, ఎమ్మెల్యే గాంధీ ల కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, మారెళ్ళ శ్రీనివాస్, మాదాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంటు ప్రేమ్ కుమార్, హనీఫ్, సద్దాం, లక్ష్మి ప్రసన్న, లక్ష్మి, సర్దార్,నరేష్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా చిట్టెం దంపతుల వివాహ మహోత్సవ వేడుకలు





నారాయణపేట డిసెంబర్ 7 (నగర నిజం) :తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ్యుడు చిట్టెం రామ్మోహన్ రెడ్డి చిట్టెం సుచరిత దంపతుల వివాహ మహోత్సవ వేడుకలను శనివారం నాడు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ఉదయము స్థానిక శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో వారి దాంపత్య జీవితం ఎల్లకాలం కళకళలాడి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వగృహంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు మక్తల్ మున్సిపల్ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేన్ మొగిలి అప్ప జగ్గలి రాములు మాగానూరు మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి నేడు మాజీ సర్పంచి హుస్సేన్ ప్ప టిఆర్ఎస్ పార్టీ నాయకులు వన్నెకారి రాజు జుట్ల సాగర్ పురుషోత్తం గౌడ్ ఈశ్వర్ యాదవ్ బండారి ఆనంద్ ఎండి సాదిక్ బాల్చాడు రాజు సుతారి రవి అక్రమ్ రాఘవేందర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కట్టలక్ష్మి మృతదేహానికి నివాళులర్పించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రేడ్డి



(హావేళ్ళి ఘణపూర్ మండలం/ మెదక్ నగర నిజం ప్రతినిధి) నవంబర్ 07. మెదక్ జిల్లా నిజాంపేట మండలం నందిగామ గ్రామానికి చెందిన రామాయంపేట మండలం నమస్తే తెలంగాణ పత్రిక విలేఖరి కట్ట.ప్రభాకర్ మాతృమూర్తి కట్ట లక్ష్మి శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి శనివారం నందిగామ గ్రామానికి విచ్చేసి లక్ష్మీ మృతదేహానికి నివాళులర్పించి కట్ట ప్రభాకర్ కు మనోధైర్యాన్ని చెప్పారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పిటిసి.విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ. సంపత్ నందిగామ మాజీ సర్పంచ్ సంగు స్వామి,బిఆర్ఎస్ నాయకులు తిరుమల్, ఆకుల రాములు, నర్సింలు, మండల పత్రిక విలేకరులు తదితరులు ఉన్నారు.

# డిసెంబర్ 10న ఛలో హైదరాబాద్ వికలాంగుల మహాధర్నా విజయవంతం చేయాలి

**ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ**



నారాయణపేట,డిసెంబర్ 7, (నగర నిజం ):వికలాంగుల పెన్షన్ రూ, 6000లకు పెంచి వెంటనే అమలు చేయాలని, అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిసెంబర్ 10 న హైదరాబాద్ ఇంద్రా పార్క్ వికలాంగుల మహాధర్నా నిర్వహిస్తున్నామని ఎంపీ ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి కే కాశప్ప తెలిపారు.శనివారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నారాయణపేట అంబేద్కర్ భవనం ముందు ఛలో హైదరాబాద్ కార్యక్రమం పోస్టర్ ను జిల్లా సహాయ కార్యదర్శి బాలరాజ్ బసవరాజ్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు కథలు జిల్లా నాయకులు గోవిందు మల్లేష కలిసి ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతున్న వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. పెన్షన్ పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయడంలో కాలయాపనచేస్తున్నారని అన్నారు సకలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదన్నారు.ప్రభుత్వం పెన్షన్ పెంపు నిర్ణయం కోసం 44.44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు ఎదురుచూస్తున్న ప్రభుత్వానికి కన్పించడం లేదా అని ప్రశ్నించారు.వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, వికలాంగుల చట్టాల అమలు వంటి వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు అన్ని రంగాల్లో అన్యాయం చేసిందని అన్నారు.అసెంబ్లీ సమావేశాలలోపు పెన్షన్ పెంపు పై ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ప్రకటించిన మద్యం, ఇండస్ట్రీయల్, ఎంఎస్ ఎం ఈ పాలసీల్లో వికాకలాంగులకు రిజర్వేషన్ అమలు చేయకుండా మోసం చేసిందని అన్నారు. విద్యా, ఉద్యోగాల్లో వికలాంగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పెన్షన్ పెంపు కోసం డిసెంబర్ 10 న జరిగే ఛలో హైదరాబాద్ ధర్నాకు నారాయణపేట జిల్లా నుండి వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# గున్నుకుల గ్రామంలో సీఎం కప్పు క్రీడాలు ప్రారంభం

**నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్నిక రెడ్డి**



నారాయణపేట డిసెంబర్ 7,( నగర నిజం ): నారాయణపేట నియోజకవర్గం లోని ధన్వాడ మండల పరిధిలోని గున్ముకుల గ్రామంలో సీఎం కప్ నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడల్లో రాణించి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబడచాలన్నారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో పేట ఎమ్మెల్యే చిట్టెం డాక్టర్ పర్ణిక రెడ్డికి శాలువాలు పూలమాలలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ధన్వాడ మండల అధ్యక్షులు కావాలి నరహరి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మకు వినతి


**భాగ్యలక్ష్మి కాటన్ మిల్లును సందర్శించిన ఎంపీ**



నారాయణపేట,డిసెంబర్ 7,( నగర నిజం)పాలమూరు పార్లమెంట్ పరిధిలో మంజూరైన నవోదయ పాఠశాలను వెనుకబడిన మండలమైన ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే. అరుణమ్మ గారికి వినతి పత్రం ను ధన్వాడ మండల బిజెపి నాయకులు పి. రాంచంద్రయ్య, కుర్వ. మల్లయ్య, లంకాలగోవర్ధన్ గౌడ్, జుట్ల సుదర్శన్ గౌడ్, చింతనపూ. నర్సిములు, విష్ణువర్ధన్ రెడ్డిలు అందజేశారు. ఇటీవల నారాయణపేట జిల్లా, మండలం, లింగంపల్లి స్టేజి దగ్గర వున్న భాగ్యలక్ష్మి కాటన్ మిల్లులో షార్ట్ సర్క్యూట్ కు, కోట్లల్లో నష్టం వాటిల్లి దగ్ధమైన మిల్లును డీకే అరుణమ్మ సందర్శించి మిల్లు యాజమాన్యం పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది.

# శ్రీ శ్రీ శ్రీ సరస్వతి దేవాలయానికి రూ, 51000 వితరణ

**మరికల్ మాజీ సర్పంచ్ జగదీష్**



నారాయణపేట,డిసెంబర్,7,(నగరనిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న చదువుల తల్లి శ్రీ శ్రీ శ్రీ సరస్వతి దేవి దేవాలయానికి మరికల్ మండల కేంద్రానికి చెందిన బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురటి హరితేజ రూ,51,000 రూపాయలు వితరణ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కానుగంటి కృష్ణయ్య, కొండన్న కే, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ ఎస్సై రాములుకి ఘన సన్మానం



**నారాయణపేట,డిసెంబర్ 7,(నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో నూతనంగా ఎస్సై గా బాధ్యతలు తీసుకున్న ఎం. రాములు నీ మర్యాదపూర్వకంగా కలిసి యువకులు శుభాకాంక్షలు చెప్పడం జరిగింది.మరికల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కాటేకొండ అంజన్న వారి యువ బృందంతో కలవడం జరిగింది. అనంతరం శాలువాలతో ఘన సన్మానం చేయడం జరిగింది. మరికల్ ఎం.రాములు మాట్లాడుతూ మరికల్ గ్రామ యువకులు శాంతిభద్రతలకు ఆటంకం జరగకుండా చెడు అలవాటుకు దూరంగా ఉండి మంచి మార్గంలో ఉండాలని చెప్పడం జరిగింది.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# -మేధావులు జైల్లో... నేరస్తులు చట్టసభల్లో - కూనమనేని సాంబశివరావు మండిపాటు-

- శంషాబాద్ ఎలైట్ హెూటల్ వేదికగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు
- ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, ప్రొఫెసర్ హరగోపాల్
- ఎర్ర జెండా కింద పోరాడుతున్న ప్రజలు తిరగబడితే సామ్రాజ్యవాదుల పునాదులు కదలడం ఖాయమన్న కూనమనేని
- రైతు వ్యతిరేక చట్టాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన పౌర హక్కుల నేత హరగోపాల్








రాజేంద్రనగర్, డిసెంబర్ 7(నగరనిజం ప్రతినిధి):నేరాలు, అవినీతి కుంభకోణాలు చేసిన నేరస్తులు దర్జాగా చట్టసభల్లో కూర్చుంటే మేధావులు జైళ్ళలో మగ్గుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయాల్లో రాజకీయ నాయకులు విసిరే డబ్బులకు ఆశపడి ప్రజలు నేరస్తులను ఓట్లు వేసి గెలిపించి చట్టసభలకు పంపిస్తున్నారని, తద్వారా నేరస్తులే చట్టాలను తయారు చేస్తున్నారని ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. శనివారం నాడు రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ ఎలైట్ హెూటల్ వేదికగా మొదలైన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు కూనమనేని సాంబశివరావు,పౌర హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్ తో పాటు సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశాలను ఉద్దేశించి మాట్లాడిన కూనమనేని సాంబశివరావు.... ప్రస్తుత పొలిటికల్ సిస్టం పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజల సమస్యలను అస్త్రాలుగా చేసుకొని నిర్విరామంగా పోరాటం చేస్తున్న మేధావుల పై పాలకులు తప్పుడు కేసులు, రాజ ద్రోహం కేసులు పెట్టి జైల్లో పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు నేరాలు, అవినీతి కుంభకోణాలకు పాల్పడే వారిని ప్రజలు చట్టసభలకు ఎన్నుకుంటుండడంతో నేరస్తులే చట్టాలను తయారు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు విసిరే డబ్బులకు ఆశపడి ప్రజలు నేరస్తులకు ఓట్లు వేసి గెలిపించడం ద్వారా చట్టసభలకు పంపిస్తున్నారని, ఇది మంచి సంప్రదాయం కాదని కూనమనేని హెచ్చరించారు. నేరస్తులను ఎన్నుకుంటున్న ప్రజల్లో ఇప్పటికైనా మార్పు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఎర్రజెండా నీడన దశాబ్దాలుగా పోరాటాలు సాగిస్తున్న ప్రజలు తిరగబడితే సామ్రాజ్యవాదుల పునాదులు కూలిపోవడం ఖాయమని కూనమనేని సాంబశివరావు అభిప్రాయపడ్డారు. కమ్యూనిస్టు పార్టీలకు ఓట్లు, సీట్లు ముఖ్యం కాదని, ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ఎర్ర జెండా నీడన పోరాటాలు చేయడం కమ్యూనిస్టుల నైజమని కుండ బద్దలు కొట్టారు. ప్రజలు కమ్యూనిస్టు పార్టీలకు ఓట్లు వేయకపోతుండడం వల్లనే తప్పనిసరి పరిస్థితుల్లో ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంటోందని ఆయన వాపోయారు.

### రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి - ప్రో హరగోపాల్

కేంద్ర ప్రభుత్వం తక్షణమే రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని పౌర హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. ప్రాణాలకు తెగించి పంజాబ్, చండీగఢ్ లాంటి రాష్ట్రాలకు చెందిన రైతులు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు సాగిస్తున్నప్పటికీ నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదని ఆయన విమర్శించారు. మరోవైపు స్వామినాథన్ కమిషన్ ఒకరకంగా దేశ రైతాంగానికి మంచితో పాటు చెడు కూడా చేసిందని హరగోపాల్ అభిప్రాయపడ్డారు. స్వామినాథన్ కమిటీ చేసిన సిఫార్సుల వల్ల వంగడాలు భారతీయ రైతులకు దక్కకుండా పోయాయని ఆయన వాపోయారు. తొలిరోజు సమావేశాల్లో బికేయంయు జాతీయ ప్రధాన కార్యదర్శి నిర్మల్ పాండే, సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, డీకేయంయు రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కార్తయ్య, వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట రాములు, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, సీపీఐ కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగరావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, పార్టీ సీనియర్ నేతలు కావలి నరసింహ, ముత్యాల యాదిరెడ్డి, కే రామస్వామి, బి కే యం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య, జిల్లా అధ్యక్షుడు జే. అంజయ్య, బి కే యం యు రాష్ట్ర కార్యదర్శి సృజన్ కుమార్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి రామకృష్ణ, సామిడి శేఖర్ రెడ్డి, భారతరాజు నరసింహ, సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రాగిరి తదితర పార్టీ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎంకప్ తెలంగాణ గ్రామస్థాయి క్రీడా పోటీలు ప్రారంభోత్సవము

- పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి




నారాయణపేట,డిసెంబర్ 7,( నగర నిజం ):ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో గ్రామస్థాయి క్రీడా పోటీలు ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి ఆధ్వర్యం లో ప్రారంభించారు.ప్రారంభించినారు ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని జిల్లాకు మరియు మంచి పేరు తేవాలని విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నచో మంచి భవిష్యత్తు ఉంటుందని మీకు ఆటలు ఎంత ఇష్టమో నాకు ఆటలంటే చాలా ఇష్టం తెలియజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ గోవిందరాజులు మాట్లాడుతూ ఈ పోటీలు మండల స్థాయి జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పాల్గొని నారాయణపేట జిల్లాకు మంచి తేవాలని తెలియజేశారు ఈ పోటీల్లో కబడ్డీ కొక్కో వాలీబాల్ అథ్లెటిక్ విద్యార్థులు పాల్గొనడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్ కృష్ణ మండల విద్యాధికారి శ్రీ బాలాజీ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య నారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి డి వై ఎస్ ఐ వెంకటేష్ పంచాయత్ సెక్రటరీ సుమలత ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జి నర్సింలు జిల్లా మాజీ యూత్ ప్రెసిడెంట్ శ్రీ కోట్ల రవీందర్ రెడ్డి జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు కాంత కుమార్ కేశవరెడ్డి కే రవికుమార్ నవీన్ గౌడ్ నరసింహులు మాజీ ఉపసర్పంచ్ నీలి రాములు, మాజీ ఎంపీటీసీ శేఖర్, ఏ వెంకటప్ప,ఆలుగడ్డ రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు మంగళ భాను ప్రకాష్,లక్ష్మణ్ ,ప్రతాప్, నర్సింలు, శశిరేఖ ,నిర్మల,శిరీష దేవి,రఘురాం రెడ్డి, ప్రజలందరూ తదితరులు పాల్గొన్నారు.




# జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

- రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేసిన కెసిఆర్
- 2 లక్షల రుణమాఫీతో దేశం దృష్టి సారించిన తెలంగాణ
- మూసి అభివృద్ధితో హైదరాబాద్‌కు మరింత ఖ్యాతి
- అభివృద్ధికి శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డి
- లోకల్ బాడీ ఎన్నికల్లో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తాం
- బిజెపి బిఆర్ఎస్ ఒకటే
- ఆ రెండు పార్టీలు కలిపి కాంగ్రెస్ ప్రభుత్వం పై విష ప్రచారం
- 6 గ్యారంటీల అమలుతో రాష్ట్రం మరింత అభివృద్ధి
- మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత.
- కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్.
- గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి అన్నారు.



కూకట్పల్లి డిసెంబర్ 07,(నగర నిజం ప్రతినిధి నగేష్) : ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ కమిటీ ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, ఆధ్వర్యంలో ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో టెంపుల్ బస్ స్టాప్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయోత్సవ సభా కార్యక్రమానికి హరివర్ధన్ రెడ్డి,కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరు గ్యారెంటీ ల హామీతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అయితే గత ప్రభుత్వం కేసీఆర్ హయంలో ఆర్థిక విధ్వంసం చేసిందన్నారు. ప్రజల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుంటే భారత రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీలు ఏకమై అడ్డుకొని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రెండు లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దేశం దృష్టిని ఆకర్షించింది అన్నారు. బిజెపి బీఆర్ఎస్ ఒక్కటేనని చీకట్లో ఒప్పందాలు కుదుర్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ సర్వతో ముఖాభివృద్ధికి కృషిలో భాగంగా మూసి ప్రక్షాళనతో హైదరాబాద్ నగర ఖ్యాతిని పెంచడంతోపాటు కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత రంగారెడ్డి, నల్గొండ జిల్లా రైతులకు మేలు చేసే కార్యక్రమాన్ని చేపడితే బిజెపి బీఆర్ఎస్ లు అడ్డుకుంటున్నాయని విమర్శించారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన మూసి అభివృద్ధి ప్రక్షాళన ఆగదని అన్నారు. 6 గ్యారంటీలను అమలు చేసి రాష్ట్రంలో ఉన్న నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతారని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో జరిగే ఏ స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మ్రోగిస్తుందన్నారు. ప్రజలు ప్రతిపక్షాల దురుద్దేశ పూరిత విమర్శలకు ఆకర్షితులై వారి మాటలు నమ్మితే నష్టపోతారన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం పలు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల సంక్షేమాన్ని కృషి చేస్తుందన్నారు.కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత మాట్లాడుతూ, మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు.ఇప్పటికే మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణంతోపాటు పలు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణా రాజ్ పుత్, ఫణీంద్ర కుమార్, సంజీవరావు, మేకల మైకల్, పొడుగు అప్పారావు, సంధ్య, రేష్మ, జోజమ్మ, 114 డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రంగస్వామి, శివ చౌదరి, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, బుచ్చి మల్లి, బాలానగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సోను, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, గిరి నాయుడు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల మల్లేష్ ఒక మిలిటెంట్ - సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు

- బాల మల్లేష్ చిత్రపటానికి కూనమనేని తోపాటు ప్రొఫెసర్ హరగోపాల్, సీపీఐ జాతీయ నేత అజీజ్ పాషా, రాష్ట్ర నేతలు పానుగంటి పర్వతాలు, పార్టీ జిల్లా అధ్యక్షుడు పాలమాకుల జంగయ్య, శంషాబాద్ అధ్యక్షుడు నర్రాగిరి ఘనంగా నివాళి
- శంషాబాద్ ఎలైట్ హెూటల్లో బాల మల్లేష్ సంతాప సభ




రాజేంద్రనగర్, డిసెంబర్ 7(నగరనిజం ప్రతినిధి): కమ్యూనిస్టు పార్టీలో ఒక మిలిటెంట్ గా ఎదిగిన బాల మల్లేష్ ఆకస్మిక మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు తో పాటు పౌర హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్ అభిప్రాయపడ్డారు. బాల మల్లేష్ ఎర్రజెండా నీడన ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్విరామ పోరాటం చేశారని వారు గుర్తు చేశారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సీపీఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల మల్లేష్ సంతాప సభను శనివారం నాడు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో నిర్వహించారు. శంషాబాద్ లోని ఎలైట్ హెూటల్ లో నిర్వహించిన బాల మల్లేష్ సంతాప సభలో పాల్గొన్న కూనమనేని సాంబశివరావు, ప్రొఫెసర్ హరగోపాల్, సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, పార్టీ జిల్లా అధ్యక్షుడు పాలమాకుల జంగయ్య,సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, డీకేయంయు రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట రాములు, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సాయిల్ గౌడ్, సీపీఐ కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగరావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, పార్టీ సీనియర్ నేతలు కావాలి నరసింహ, ముత్యాల యాదిరెడ్డి, కే రామస్వామి, బి కే యం యు జిల్లా కార్యదర్శి బుద్దుల జంగయ్య, జిల్లా అధ్యక్షుడు జే.అంజయ్య, బి కే యం యు రాష్ట్ర కార్యదర్శి సృజన్ కుమార్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి రామకృష్ణ, సామిడి శేఖర్ రెడ్డి, భారత రాజ్ నరసింహ, సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి తదితర నేతలు కామ్రేడ్ బాల మల్లేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కూనమనేని సాంబశివరావు, ప్రొఫెసర్ హరగోపాల్... పార్టీలో చురుకైన నేతగా, ఒక మిలిటెంట్ గా ఎదిగిన బాల మల్లేష్ కమ్యూనిస్టు పార్టీ పటిష్టత కోసం ఎనలేని కృషి చేశారని ప్రశంసంచారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలే ఆయుధంగా చేసుకొని పోరాటాలు చేసిన ఘనత బాల మల్లేష్ దక్కుతుందని వారు పేర్కొన్నారు. చురుకైన నేతగా ఎదిగిన బాల మల్లేష్ ఆకస్మిక మరణం పేద ప్రజలకు తీరని లోటు అని కూనమనేని సాంబశివరావు, ప్రొఫెసర్ హరగోపాల్ అభిప్రాయపడ్డారు. బాల మల్లేష్ మృతితో నిరుపేద ప్రజలు ఒక ఉద్యమకారుడిని కోల్పోయారని వాపోయారు. బాల మల్లేష్ ఆధ్వర్యంలో జరగాల్సిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు... ఆయన లేకుండా జరుపుకోవడం పట్ల కూనమనేని, ప్రొఫెసర్ హరగోపాల్ విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ బాల మల్లేష్ కు రెడ్ సెల్యూట్ అంటూ పార్టీ నేతలు కార్యకర్తలు నినాదాలు చేస్తూ జోహార్లు అర్పించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# జీవితాంతం కమ్యూనిస్టు విలువలకు కట్టుబడిన కామ్రేడ్ బాలమల్లేష్

**సిపిఐ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్**



జవహర్ నగర్ నగర నిజం న్యూస్ డిసెంబర్ 7 సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ బాల మల్లేష్ సంతాప సభ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు కలకొండ కాంతయ్య అధ్యక్షతన శంషాబాద్ ఎలైట్ హెూటల్ లో నిర్వహించారు... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు , మాజీ ఎంపీ అజిత్ పాష ,ప్రొఫెసర్ హరగోపాల్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, మేడ్చల్ జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్ ,సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి పాండే మరియు పార్టీ నేతలతో పాటు ప్రజా సంఘాల రాష్ట్ర నేతలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ మాట్లాడుతూ కమ్యూనిస్టు విలువలు పాటిస్తూ రెడ్ గార్డ్ వాలంటరీ స్థాయి నుంచి సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, యువజన సంఘం జాతీయ నాయకుడిగా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా మేడ్చల్ జిల్లా బాధ్యులుగా ఇలా అనేక రకాలుగా పార్టీలో ఎన్నో బాధ్యతలు నిర్వహించి పార్టీ తరఫున ప్రజలకు ఎంతో సేవ చేశారని పేర్కొన్నారు... విద్యార్థి దశ నుంచి వామపక్ష భావజాలం కలిగిన బాల మల్లేష్. ఆదర్శ వివాహం చేసుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారని తను తన కుటుంబం మొత్తం పార్టీ కోసం ప్రజల కోసం నిలిచారన్నారు.... శ్రమజీవుల కోసం కష్టజీవుల కోసం చేసే పోరాటాలు వారికి నిజమైన నివాళి అని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా వారి ఆశే సాధన కోసం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# ఈ నెల 13 నుంచి రాజమూరు ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చేతుల మీదిగా ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ**



డిసెంబర్ 07,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం చిన్నరాజమర్ గ్రామంలోని ప్రసిద్ధి చెందిన ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. ఈ సంవత్సరం స్వామి వారి బ్రహ్మోత్సవాలు 13డిసెంబర్ నుండి 17 డిసెంబర్ వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా శనివారం రోజు స్వామి వారికి సంబంధించిన బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆర్.రాఘవేంద్ర చారి,ఈవో ప్రసాద్,ఆలయ అర్చకులు,సిబ్బంది,కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



# పేటలో మున్సిపల్ పార్క్ ప్రారంభం


నారాయణపేట,డిసెంబర్ 7,( నగర నిజం):నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్కును పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి,ఎంపీ డీకే అరుణమ్మలు ప్రారంభించారు. శనివారం నారాయణపేటలో ఈ ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి ఆధ్వర్యంలో అర్బన్ మహిళా క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు. వివిధ గ్రామాల పంచాయతీ నుంచి వచ్చిన సఫాయి కార్మికులకు ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు పక్క మొదటి ప్రాధాన్యత కల్పించి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాల పరిష్కారమే మాఎజెండా

- ఇచ్చిన హామీలకు మించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం
- నీలం మధు ముదిరాజ్
- ప్రతి పథకాని సవివరంగా వివరించిన నీలం
- బచ్చుగూడలో ప్రజా పాలన విజయోత్సవాలు
- హాజరైన ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ కాట శ్రీనివాస్ గౌడ్







పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 7 నగర నిజం ( ప్రతినిధి సాయిరాం )ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం పటాన్చెరు మండలం బచ్చుగూడ గ్రామపంచాయతీ పరిధిలో పటాన్చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మెట్టు సాయి కుమార్ నీలం మధు ముదిరాజ్ కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేండ్ల పాటు నిర్లక్ష్యం చేసిన అన్ని వర్గాలకు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. ఏడాదిలోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తన మార్కు పాలనను చూపిస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని విడతల వారీగా అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీని పూర్తి చేశామని సంక్రాంతి సందర్భంగా పెట్టుబడి సహాయమైన రైతు భరోసాను సైతం జమ చేస్తామని తెలిపారు. పదేండ్ల పాటు గత ప్రభుత్వం నిరుద్యోగులను గాలికొదిలేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఏడాదిలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని కొనియాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా బీసీ కులగణన చేపట్టి బీసీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ పాలనను తెలంగాణ అస్తిత్వానికి జరిగిన అన్యాయాన్ని సరి చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగుతోందని దశలవారీగా అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా మార్చుతామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో టి పి సి సి మెంబర్ శ్రీనివాస్ రెడ్డి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కాట సుధారాణి వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మున్సిపల్ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో మహిళ మృతి



చౌటుప్పల్ డిసెంబర్ 7 (నగర నిజం) : చౌటుప్పల్ మున్సిపల్ తంగడి పల్లి కి చెందిన చింతల భారతమ్మ భర్త గాలయ్య వయసు 50 సంవత్సరాలు ఇంటిలో సంపులో ఉన్న నీటిని ఇంటి పైన ఉన్న వాటర్ ట్యాంకు కు ఎక్కించడానికి మోటార్ కు ఉన్న విద్యుత్ కనెక్షన్ కు ఇంటిలోని విద్యుత్ కనెక్షన్ జాయింట్ చేస్తుండగా అప్పటికే మోటార్ స్విచ్ ఆన్ చేసి ఉండడం వల్ల ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి కిందపడగా చుట్టుపక్కల వాళ్ళు గమనించి మృతురాలుని చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరీక్షించిన డ్యూటీ డాక్టర్ అప్పటికే మృతి చెందినట్లుగా ప్రకటించారు.

# చేనేత హస్త కళల అధ్యాయనంలో విద్యార్థులు



చౌటుప్పల్ డిసెంబర్ 7 (నగర నిజం) : చౌటుప్పల్ మండలం మల్కాపురం లో మిమి క్రాఫ్ట్స్ ను సందర్శించిన హైదరాబాదుకు చెందిన ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు మల్కాపురంచేనేత హస్త కళలను అధ్యయనం చేయడానికి హైదరాబాదులోని అర్నిత ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ విద్యార్థులు చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం, మల్కాపురం లోని టెక్స్టైల్ పార్క్ లను సందర్శించారు. కొయ్యల గూడెం లో ప్రకృతి రంగులతో వస్త్రాలను తయారు చేసే విధానాన్ని దుద్యాల శంకర్ వారికి వివరించారు. ప్రకృతి నుంచి రంగులను సేకరించే పద్ధతిని, వాటితో పర్యావరణహితంగా వస్త్రాలకు రంగులను అద్దే విధానాన్ని విద్యార్థులు అధ్యయనం చేశారు. మల్కాపురం టెక్స్టైల్ పార్కులోని "మిమీ క్రాఫ్ట్స్" హస్త కళల కేంద్రాన్ని విద్యార్థుల బృందం సందర్శించింది. ప్రాచీన హస్తకళలైన బాతిక్, స్క్రీన్, బ్లాక్, టై అండ్ డై పద్ధతుల్లో వస్త్రాలపై డిజైన్లు వేయడాన్ని వారికి ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ కే. కృష్ణమూర్తి వివరించారు. ప్రాచీన హస్తకళలను కాపాడి ముందు తరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ యూనిట్ నుప్రారంభించినట్టు వివరించారు. ఈ సందర్శనలో ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్ ఫ్యాకల్టీలు ఎం. సరిత, జె. రచిత, జి. రక్షిత తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఎంపీ, ఎమ్మెల్యేను సన్మానించిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు



నారాయణపేట, డిసెంబర్7,( నగర నిజం):నారాయణపేట జిల్లా కేంద్రంలో మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ, నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి లకు టీ డబ్ల్యూ జె ఎఫ్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు లొట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీ డబ్ల్యూ జె ఎఫ్ పేట జిల్లా నాయకులు మాధవ్,సోఫీ, సలీం, ఇమామ్. సయ్యద్ లు పాల్గొన్నారు.

# కనుమనూరు గ్రామంలో సీఎం కప్ క్రీడలు ప్రారంభం





నారాయణపేట,డిసెంబర్ 7,(నగర నిజం):తెలంగాణ రాష్ట్ర సీఎం కప్ 2024 సంవత్సరము గ్రామీణ క్రీడోత్సవాలలో భాగంగ జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్, కనుమనూరు నందు గ్రామీణ స్థాయి సీఎం కప్ క్రీడలనుఎంపీడీవో కొండన్న ప్రారంభించారు. . ఈ కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బాల నారాయణ, మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి మనోరంజని, వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్, వెంకటేష్, జ్యోతి, శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు, సెక్రెటరీ రమేష్ కుమార్, గ్రామ ప్రజలు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ వద్ద అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపిన హెచ్ఎండిఏ

- ఎయిర్ పోర్ట్ దారిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత
- హెచ్ఎండిఏ సేకరించిన భూముల్లో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- పరిహారం ముట్ట లేదంటూ బాధితుల గగ్గోలు









రాజేంద్రనగర్, డిసెంబర్ 7(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద అక్రమ నిర్మాణాలపై హెచ్ఎండి అధికారులు ఉక్కు పాదం మోపారు. విమానాశ్రయానికి రాకపోకలు సాగించడానికి సేకరించిన భూముల్లో చేపట్టిన పలు అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. హెచ్ఎండిఏ అధికారి మీనాక్షి భారీగా పోలీసు బలగాలను మోహరించి జెసిబిల సాయంతో కూల్చివేతలు చేపట్టారు. మరోవైపు తమకు నష్టపరిహారం చెల్లించకుండా నిర్మాణాలను ఏ విధంగా కూల్చివేస్తారంటూ బాధితులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తతకు దారితీసింది. వివరాల్లోకి వెళితే.... రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటయ్యాక విమానాశ్రయానికి వెళ్లే దారిలో ఫ్లైఓవర్ జంక్షన్ నిర్మించడానికి 2007 లో హెచ్ఎండి అధికారులు హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి పక్కన ఉన్న కొంత భూమిని సేకరించారు. అయితే నష్టపరిహారం విషయంలో ఇటు బాధిత రైతులు అటు హెచ్ఎండీఏ అధికారులకు మధ్యన వివాదం నెలకొంది. భూమికి భూమి చెల్లించాలంటూ రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మరోవైపు సేకరించిన భూమికి సంబంధించి పరిహారాన్ని హెచ్ఎండిఏ అధికారులు న్యాయస్థానం ద్వారా జమ చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా హెచ్ఎండిఏ భూసేకరణ జరిపిన స్థలాలను సదరు యజమానులు ఇతరులకు అద్దెకు ఇవ్వడంతో పెద్ద మొత్తంలో వ్యాపార సముదాయాలు వెలిశాయి. హెూటల్లు, కారు మెకానిక్ షాపులతోపాటు, ఇతర వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేశారు. మరోవైపు విమానాశ్రయానికి రాకపోకలు సాగించడానికి వీలుగా హెచ్ఎండిఏ నిర్మించిన ఫ్లైఓవర్ కింద భాగాన్ని కబ్జా చేసిన కొందరు... హెచ్ఎండిఏ స్థలాన్ని మెకానిక్ జోన్ గా ఏర్పాటు చేసుకున్నారు. దీంతో హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి మీదుగా విమానాశ్రయానికి వెళ్లే దారిలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో ఆలస్యంగా మేల్కొన్న హెచ్ఎండిఏ అధికారులు.... శనివారం నాడు చర్యలు చేపట్టారు. ఈ మేరకు హెచ్ఎండిఏ అధికారి మీనాక్షి ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన అధికారుల బృందం శనివారం నాడు భారీగా పోలీసు బలగాలను మోహరించి శంషాబాద్ వద్ద కూల్చివేతలు చేపట్టారు. దీంతో స్థలం యజమానులు అధికారులతో వాగ్వాదానికి దిగి కూల్చివేతలను అడ్డుకోవడానికి ప్రయత్నించడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పటాన్చెరులో ఫ్లై ఓవర్ నిర్మించండి

**రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ మధుసూదన్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్**



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 7 నగర నిజం ( ప్రతినిధి సాయిరాం )జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పటాన్చెరు పట్టణంలో వ్యాపారస్తులకు స్థానికులకు నష్టం వాటిల్లకుండా ఫ్లై ఓవర్ నిర్మించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ మధుసూదన్ రెడ్డికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాదులోని ఆర్ అండ్ బి. కార్యాలయంలో. సీఈ మధుసూదన్ రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు ఈ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గం లో చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మియాపూర్ నుండి పటాన్చెరు వరకు చేపడుతున్న ఆరు వరసల జాతీయ రహదారి విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో విస్తరణ మూలంగా పటాన్చెరువు పట్టణంలో వ్యాపార సంస్థలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఇది అంశంపై అప్పటి సీఈ గణపతి రెడ్డికి సైతం విజ్ఞాపన పత్రాన్ని అందించడంతో పాటు పటాన్చెరు పట్టణంలో స్వయంగా పర్యటించడం జరిగిందని తెలిపారు. రహదారి విస్తరణ మూలంగా వ్యాపారస్తులకు స్థానికులకు నష్టం కలగకుండా ఫ్లై ఓవర్ నిర్మించాలని కోరారు సానుకూలంగా స్పందించిన సీఈ మధుసూదన్ రెడ్డి.. ఈ అంశాన్ని జాతీయ రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి. నితిన్ గడ్కారీ దృష్టికి తీసుకొని వెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే జిఎంఆర్ వెంట పటాన్చెరు పట్టణానికి సంబంధించిన వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# పరిహారం ఇవ్వకుండానే భూములు లాక్కుంటారా

## - కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్-

- **తమకు ముందస్తుగా ఎలాంటి నోటీసు ఇవ్వలేదని మండిపాటు**
- **వివాదం కోర్టు పరిధిలో ఉండగా కూల్చివేతలు ఎలా చేస్తారన్న మేకల వెంకటేష్ ముదిరాజ్**







రాజేంద్రనగర్, డిసెంబర్ 7(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి పక్కన ఉన్న తమ భూములకు హెచ్ఎండిఏ అధికారులు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండానే భూములు స్వాధీనం చేసుకుంటారా అని కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ ప్రశ్నించారు.ముందస్తుగా తమకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే తమ భూముల్లో ఏర్పాటు చేసుకున్న నిర్మాణాలను ఏ విధంగా కూల్చివేస్తారని ఆయన హెచ్ఎండిఏ అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ వద్ద వివాదాస్పద హెచ్ఎండిఏ భూముల్లో అధికారులు కూల్చివేతలు చేపట్టడంతో బాధితులు తిరగబడ్డారు. తమకు ముందస్తుగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు ఏ విధంగా చేపడతారని అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన బాధితుడు స్థానిక కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్... 2008 లో హెచ్ఎండిఏ అధికారులు తమ భూములను భూ సేకరణ చేపట్టినప్పటికీ నష్టపరిహారం విషయంలో వివాదం నడుస్తోందని చెప్పారు. నష్టపరిహారం సరిపోదని, భూమికి పరిహారంగా భూమి ఇవ్వాలని తాము డిమాండ్ చేశామని ఆయన తెలిపారు. అయితే అధికారులు ఇందుకు ఒప్పుకోకపోవడంతో తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగిందని, ప్రస్తుతం ఈ వివాదం కోర్టు పరిధిలో ఉన్నట్లు మేకల వెంకటేష్ ముదిరాజ్ వెల్లడించారు. అయితే అధికారులు తమకు నష్టపరిహారం చెల్లించకుండా, వివాదం కోర్టు పరిధిలో ఉన్నప్పుడు ఏ విధంగా కూల్చివేస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంపై తాము మరోసారి న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ తో పాటు పలువురు బాధితులు పేర్కొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి





షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 7 నగర నిజం నందిగామ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఫలితాల్లో షాద్నగర్ తాలూకా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గుండాల అనిల్ కుమార్, నందిగామ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వెంకట్ చారి లు ఎన్నికయ్యారు. వారిని శాల్వలతో ఘనంగా సన్మానించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, తో కలిసి శనివారం యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని యూత్ కాంగ్రెస్ ను బలోపేతానికి కృషి చేయాలని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామసుందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,మండల అధ్యక్షుడు జంగా నర్సింహా మాజీ ఎంపీటీసీలు కొమ్ము క్రిష్ణ, కుమారస్వామి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహా, సీనియర్ నాయకులు కావాలి క్రిష్ణ, నవపేట్ రవీందర్ గౌడ్, ఆవుల శివ శంకర్, అనిల్ రెడ్డి,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సలివేంద్రిగూడలో గోవు సురేష్ యాదవ్ స్వామి నివాసంలో ఘనంగా అయ్యప్ప పడి పూజ ప్రత్యేక పూజలు చేసిన శ్రీ గిరీష్ నాయర్ గురుస్వామి



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 7 నగర నిజం నందిగామ మండలం సలివేంద్రిగూడ గ్రామానికి చెందిన గోవు సురేష్ యాదవ్ గురుస్వామి నివాసంలో శనివారం శ్రీ గిరీష్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వాముల పాటలు, ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, లక్ష్మయ్య యాదవ్, దుర్గయ్య గౌడ్, హరి జీవన్, బంటారం సుదర్శన్ గౌడ్, నవపేట్ శేఖర్ గౌడ్, మాదారం నరసింహ గౌడ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాల్లగూడ పోచమ్మ దేవాలయాన్ని సందర్శించిన ఈటెల, కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**అమ్మవారికి ఎంపీలు ఈటెల, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు**

**నేతలను ఘనంగా సన్మానించిన కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్**







రాజేంద్రనగర్, డిసెంబర్ 7(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాల్లగూడ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ దేవాలయాన్ని భారతీయ జనతా పార్టీ కి చెందిన ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెల రాజేందర్ తోపాటు మైలార్దేవ్పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. శుక్రవారం రాత్రి అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన ఎంపీలకు స్థానిక కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి ఆలయంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెల రాజేందర్ తో పాటు తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఎంపీల తో పాటు ఇతర ప్రజాప్రతినిధులకు ఆశీర్వచనాలు అందజేశారు. మరోవైపు పోచమ్మ దేవాలయాన్ని సందర్శించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెల రాజేందర్ తోపాటు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి కౌన్సిలర్బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ఈ సందర్భంగా ఎంపీలు విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెల రాజేందర్ ప్రకటించారు. రాల్లగూడ గ్రామంలో అమ్మవారి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించడం పట్ల వారు స్థానిక నేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు బండి శ్రీధర్ యాదవ్, ప్రవీణ్ గౌడ్, మోహన్ రెడ్డి,బైరమోని మల్లేష్ ముదిరాజ్, సతీష్ యాదవ్, బిక్షపతి, నరసింహ యాదవ్ తదితర నేతలు పాల్గొన్నారు.

# కొత్తూర్ మున్సిపల్ సిబ్బందికి మంకీ క్యాపుల పంపిణీ కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 7 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందికి శనివారం కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ తన సొంత ఖర్చులతో మంకీ క్యాపులు మున్సిపల్ సిబ్బందికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ..మున్సిపల్ సిబ్బంది ప్రతిరోజు తెల్లవారుజామున వీధుల్ని శుభ్రం చేస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తున్నారు.వారి ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం మనం కూడా బాధ్యత తీసుకోవాలని అన్నారు. చలికాలంలో వారు సౌకర్యంగా ఉండేందుకు ఈ చిన్న సహాయం చేయడం జరిగింది అని తెలిపారు.తను చేసిన సహాయానికి మున్సిపల్ సిబ్బంది కౌన్సిలర్కు కృతజ్ఞతలు తెలిపి, తమ శ్రమను గుర్తించి చేసిన ఈ సహాయాన్ని అభినందించారు. ఇలాంటి చర్యలు మాకు మరింత ప్రోత్సాహాన్నిస్తాయి అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

- **కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కోరిన జాజుల**



న్యూ డిల్లి డిసెంబర్ 7 :దేశం లో ఓబీసీల సంక్షేమానికి ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కేంద్రం హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారునేడు ఢిల్లీ లోని బండి సంజయ్ నివాసం లో జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలోని ప్రతినిధుల బృందం కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారుజనాభాలో సగానికి పైగా ఉన్నటువంటి వెనుకబడిన తరగతుల కోసం కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని,ప్రత్యేక మంత్రిత్వ శాఖ ద్వారానే బీసీల అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు.దేశంలో అనేక సామాజిక వర్గాల సంక్షేమానికి 72 మంత్రిత్వ శాఖలు ఉన్నాయని కానీ మెజార్టీగా ఉన్న బీసీలకు నేటి వరకు ఏర్పాటు చేయక పోవడం చాలా బాధాకరమన్నారు. ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు తోనే కులాల సాంఘీక ఆర్థిక,సామాజిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు.దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలలో బీసీ మంత్రిత్వ శాఖాలు ఉన్నప్పటికీ కేంద్రం లో లేకపోవడం మూలంగా కేంద్ర బడ్జెట్ లో బీసీలకు ప్రతి బడ్జెట్ లో అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారుఅలాగేజనవరి 2025 లో జరిగే జనగణనలో బీసీ కులగణను చేయాలని కోరారు.కులగణనతోనే కులాల యొక్క సామాజిక,ఆర్థిక,రాజకీయ పరిస్థితులు తెలుస్థాయనీ బీసీలకు జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెరుగుతాయని ఆయన అన్నారుకేంద్రంలో బిసి సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలని ప్రాదాని మోదీ దృష్టికి తీసుక వెళ్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చారని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారుబీసీ ప్రతినిధుల బృందంలో ఏపీ అధ్యక్షులు కేసన శంకర్ రావు, నేతలు కుందారం గణేష్ చారీ , కుల్కచర్ల శ్రీనివాస్, తాటికొండ విక్రం, నాగమల్లేశ్వరావు, నరసింహా నాయక్, జాజుల లింగం, ఈడిగ శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మరికల్‌లో ఓపెన్ ఎస్ఎస్సి, ఓపెన్ ఇంటర్ పోస్టర్ విడుదల



నారాయణపేట డిసెంబర్ 7,( నగర నిజం ):ఓపెన్ ఎస్ఎస్సి మరియు ఓపెన్ ఇంటర్ పోస్టర్లు ఆవిష్కరణ స్థానిక శ్రీ వెంకట సాయి హై స్కూల్ లో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ శ్రీ శివయ్య గారు ఓపెన్ స్కూల్ పోస్టర్లను ఆవిష్కరించారు చదువు మధ్యలో మానేసిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా తన చదువును కొనసాగించవచ్చు అని చెప్పారు ఈ సదవకాశాన్ని ఈనెల 11 వరకు గడవుందని ఈ అవకాశం వినియోగించుకోగలరని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ కోఆర్డినేటర్ కె చెన్నారెడ్డి జ్యోతి రామలింగయ్య రేణుక తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-పరీక్షల నిర్వహణకు జిల్లాలో 85 పరీక్షా కేంద్రాల ఏర్పాటు**
**-ఈ నెల 9 నుండి హాల్ టికెట్ల డౌన్లోడ్ చేసుకోవాలి**
**-ఈ నెల 15, 16 తేదీల్లో పరీక్షలు**



ఖమ్మం (నగర నిజం ప్రతినిది )ఈ నెల 15, 16 తేదీల్లో జరగబోయే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో 85 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పరీక్షలు ఈ నెల 15, 16 తేదీల్లో ఉదయం 8.30 గంటలకు మధ్యాహ్నం 1.30 గంటలకు రెండు సెషన్లుగా వుంటాయని ఆయన తెలిపారు.అభ్యర్థులు పరీక్షల హాల్ టికెట్లు ఈ నెల 9 నుండి డౌన్లోడ్ కు అందుబాటులో ఉంటాయన్నారు. ఉదయం సెషన్ పరీక్షకు పరీక్షా కేంద్రం గేట్ ను ఉదయం 9.30 గంటలకు మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారని గేటు మూసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించరని కలెక్టర్ అన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ కోరారు.పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఒకరోజు ముందు వెళ్లి లొకేషన్ చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్ సెల్ఫోన్ పెన్ డ్రైవ్ బ్లూ టూత్ డివైజెస్ జువెలరీ ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని షూస్ వేసుకోవద్దని కలెక్టర్ అన్నారు.డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ లో ఫోటో స్పష్టంగా లేకున్న, సరిగా కన్పించకున్న అభ్యర్థులు 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివరిసారి చదివిన కళాశాల ప్రిన్సిపాల్ తో అటెస్ట్ చేయించి పరీక్షా కేంద్ర ఇన్విజిలేటర్ కి అందజేయాలన్నారు.దివ్యాంగ అభ్యర్థులు అర్హత గల స్క్రైబ్ ను/ కాంపెంసేటరి సమయాన్ని సదరం ధ్రువీకరణ/అపెండిక్స్-3 తో పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ కు సమర్పించాలన్నారు.

# సీఎంకప్ తెలంగాణ గ్రామస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**మండల్ ఎంపీడీవో ఎంఈఓ ఆధ్వర్యంలో**





సంగారెడ్డి జిల్లా ,డిసెంబర్ 7,( నగర నిజం ): ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయికోడ్ లో గ్రామస్థాయి క్రీడా పోటీలు ఎంపీడీవో ఎంఈఓ గ్రామపంచాయతీ ఆధ్వర్యం లో ప్రారంభించారు.ప్రారంభించినారు ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని జిల్లాకు మరియు మంచి పేరు తేవాలని విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నచో మంచి భవిష్యత్తు ఉంటుందని మీకు ఆటలు ఎంత ఇష్టమో నాకు ఆటలంటే చాలా ఇష్టం తెలియజేశారు.మాట్లాడుతూ ఈ పోటీలు మండల స్థాయి జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పాల్గొని సంగారెడ్డి జిల్లాకు మంచి పేరుతేవాలని తెలియజేశారు ఈ పోటీల్లో కబడ్డీ కొక్కో వాలీబాల్ అథ్లెటిక్ విద్యార్థులు పాల్గొనడం జరుగుతుందని తెలియజేశారుఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎంపీడీవో రాయికోడ్ గ్రామపంచాయతీ శివశంకర్ సార్ మాడల్ స్కూల్ పిడి విజయ్ కుమార్ శ్రీను పిటి గ్రామ, ప్రజలందరూ తదితరులు పాల్గొన్నారు.



**మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్: పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి ఆశీర్వాదం తీసుకున్న నందాల శ్రీనివాస్ . మున్సిపల్ వైస్ చైర్మన్. తూప్రాన్**

# నవోదయ పాఠశాలనైనా కుత్బుల్లాపూర్‌కు తీసుకురావాలి

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.**



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7,(నగర నిజం):కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి జవహర్ నవోదయ పాఠశాలలను మంజూరు చేయగా అందులో ఒకటి మేడ్చల్ జిల్లాకు కూడా కేటాయించబడిందని దీనినైనా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు ఎమ్ ఎల్ ఏ, ఎమ్ ఎల్ సి లు కలిసి నవోదయ పాఠశాలనైనా కుత్బుల్లాపూర్ కు తీసుకువచ్చేందుకు కృషిచెయ్యాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్ చేశారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్ కు మంజూరైన గురుకుల కళాశాల,మెడికల్ కళాశాల,గురుకుల విద్యాలయం లు ఇతర ప్రాంతాలకు తరలి పోయాయని వాటి గురించి ఇప్పటివరకు సిపిఐ తప్ప ఇతర రాజకీయ పార్టీలు నేటివరకు మాట్లాడిన సందర్భాలు కానీ, వాటిని ఇక్కడికి తీసుకురావడనికి ఎటువంటి ప్రయత్నాలు చెయ్యలేదని ఇప్పటికైనా అధికార పార్టీ కంగ్రెస్ నాయకులు,స్థానిక శాసన సభ్యుడు వివేకానంద లు చోరువ తీసుకొని అన్ని రాజకీయ పార్టీలను సీఎం దగ్గరికి తీసుకెళ్లి మన ప్రాంతానికి మంజూరు అయిన వాటిని మన ప్రాంతానికి వచ్చే లాగా చూడాలని అన్నారు.ఒకవేళ వారికి ప్రజల పై ప్రేమ లేకపోతే, వారికి సమయం లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో అన్ని పార్టీలను ఆహ్వానిస్తామని అప్పుడు తేదీ ఖరారు చేసి వెళ్దామని దానికైనా సిద్ధం కావాలని కోరారు.

# ఇండ్లు లేని నిరుపేదలను ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యం

**మొదటి ఫేజులో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల మంజూరు**
**రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇండ్లు మంజూరి వర్చువల్ గా ప్రారంభించిన దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**
**పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**
**క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**
**మొబైల్ యాప్ సర్వే విధానంపై అవగాహన సమావేశం**



మెదక్ బ్యూరో/నగర నిజం: ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలను ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు.మొదటి ఫేజులో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల మంజూరు చేశామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇండ్లు మంజూరి మొబైల్ యాప్.వర్చువల్ గా ప్రారంభించిన దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పారదర్శకత జవాబుదారితనం తో ఇండ్ల నిర్మిస్తామన్నారు.పేదవాని కలలు నిజం చేసేందుకే ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం లోని శంకరంపేట ఏ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా లబ్ధిదారుల వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ లో సజావుగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపిడిఓలు, తహశీల్దార్లకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. మొబైల్ యాప్ ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును ఒక్కో అంశం వారీగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను పీ.పీ.టీ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇతర సిబ్బంది అందరికి యాప్ ద్వారా సర్వే జరపాల్సిన విధానంపై శనివారం అన్ని మండలాలలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఎంపిడిఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించిన కలెక్టర్, ఇదివరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో చోటుచేసుకున్న పరిణామాల గురించి ఈ సందర్భంగా ఉటంకించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా, తహసిల్దార్ గ్రేసీబాయి, ఎంఈఓ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సొంతం అవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి కేజీబీవీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లను, వంట గదిలోని కూరగాయలు, ఆకుకూరలు, వంట సరుకులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, వండే పదార్థాలలో సరుకుల పరిమాణాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలని, ప్రతిరోజూ విద్యార్థులకు మెనూ ప్రకారం, సమయానుగుణంగా రుచికరమైన భోజనం అందించాలని, ఎక్కువ కాలం వరకు నిల్వ చేయకుండా, నాసిరకం లేకుండా సరిచూసుకోవాలని, వంట గది, పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అలాగే బోధనా నైపుణ్యాలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అదే విధంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వారి ప్రతిభా సామర్థ్యాలను పరీక్షించి, విద్యకు ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తోందని, తదనుగుణంగా విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని, పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించాలని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని తెలిపారు.ఈ పర్యవేక్షణలో తాసిల్దార్ గ్రేసీ బాయ్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల మహాసభను విజయవంతం చేయాలి

**సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి వర్గీకరణ చేపట్టాలి**
**మాదిగలు మహాసభకు భారీ సంఖ్యలో తరలిరావాలి**
**మాదిగలకు జేఏసీ నాయకులు కత్తుల కుమార్ పిలుపు**



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 7 ( నగరనిజం) : ఏబీసీడీ వర్గీకరణ సాధన కోసం డిసెంబర్ 10 న ఛలో ఇబ్రహీంపట్నంలో తలపెట్టిన మాదిగల మహాసభను జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ నాయకులు కత్తుల కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం కత్తుల కుమార్ మాట్లాడుతూ...వర్గీకరణ సాధన చివరి దశలో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు డిసెంబర్ 10న మాదిగల మహాసభను ఇబ్రహీంపట్నం వేదిక కానున్నదని చెప్పారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం హాజరవుతున్నారని వివరించారు. 30 ఏండ్లుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు వారికి జరుగుతున్న అన్యాయంపై ఎన్నో ఉద్యమాలు పోరాటాలు నిర్వహించామన్నారు. ఉద్యమంలో ఎంతోమంది మాదిగలు అమరులు కావడం జరిగిందన్నారు. అంతిమంగా మాదిగల న్యాయమైన డిమాండును సుప్రీంకోర్టు గౌరవిస్తూ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు ఇచ్చిందన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేసి మాదిగలకు ఉద్యోగాల్లో అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. అన్ని పార్టీలు వర్గీకరణను మద్దతుగా నిలిచాయని చెప్పారు. ఆ అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వర్గీకరణను అమలు చేసి భవిష్యత్తులో నిర్వహించే అన్ని ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లో, ఇప్పుడు జరగబోయే ఉద్యోగాల భర్తీలో మాదిగలకు మాదిగ ఉపకులకు న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న ఇబ్రహీంపట్నం మాదిగలు అత్యధికంగా ఉన్న ప్రాంతం ఈ మాదిగలే అనేక సామాజిక ఉద్యమాల్లో ముందు వరుసలో ఉండి ఎన్నో న్యాయపోరాటాలకు సైతం నాయకత్వం వహించారన్నారు. వర్గీకరణ అనే అంశం న్యాయమైన డిమాండ్ అన్నారు. డిసెంబర్ 10న జరిగే మాదిగల మహాసభకు విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు, ప్రతి మాదిగ బిడ్డ భారీగా తరాలిరావాలని కత్తుల కుమార్ పిలుపునిచ్చారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మహిళలు రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాలి

## మహిళా సంఘాలకు సూచించిన, డి. ఆర్.డి.ఓ శ్రీలత



మహేశ్వరం డిసెంబర్ 07 (నగరనిజం) :మహిళలు బ్యాంకు రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాలని డి. ఆర్.డి.ఓ శ్రీలత పేర్కొన్నారుశనివారం మహేశ్వరం మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామంలో ఇందిరా మహిళ శక్తి సంబారాల్లో భాగంగా ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ సంఘాలకు కోటి రూపాయల బ్యాంక్ ఋణాల చెక్కును అందజేశన్నారు, బ్యాంక్ ఋణాలు తీసుకొని, స్వంత అవసరాలకు వాడుకోకుండా, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆర్థికంగా ఎదగాలని అన్నారు.బ్యాంక్ ఋణాలు పొందేటప్పుడు ఎవరికైతే అవసరం ఉందో వారు తీసుకొని సక్రమంగా చెల్లించాలని అన్నారు, తీసుకున్న ఋణాలలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు,తుమ్మలూరు గ్రామంలో ఇందిరా మహిళ శక్తిలో భాగంగా కోడి పిల్లల మదర్ యూనిట్ ను నెలకొల్పామని తెలిపారు. 26 మంది సభ్యులు 48 లక్షల రూపాయలతో ఎంటర్ ప్రైసెస్ కార్యక్రమాలు నెలకొల్పడం సంతోషకరమని అన్నారు,బ్యాంక్ ఋణాలు పొందిన మహిళలకు, లోన్ భీమా, ప్రమాద భీమా కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు,మహిళలకు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవడం కోసం పుట్టగొడుగుల పెంపకంపై మండలంలో సోమవారం నుండి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు,తుమ్మలూరు గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రమును నెలకొల్పి, స్కూల్ పిల్లలకు యూనిఫాంలు కుట్టలని తెలిపారు,మహిళా శక్తి క్యాంటీన్ ను మహేశ్వరం మండాలనికే ఇవ్వనున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఏ.పి.యం. సత్య నారాయణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు కవిత, బ్యాంక్ మేనేజర్ రాజేష్ కుమార్, సి.సి వీరాంజనేయులు, గ్రామసంఘం అధ్యక్షురాలు జ్యోతి, వీ.వో.ఏ లు మరియు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నగరనిజం ఎఫెక్ట్

## లీకేజీకి అడ్డుకట్ట వేసిన ఇరిగేషన్ అధికారులు







నగరనిజం

చెరువుకు రంధ్రం వృధాగా పోతున్న నీరు

అధికారులు పట్టించుకోవట్లేదంటున్న రైతులు

మహేశ్వరం డిసెంబర్ 04 (నగరనిజం) :చెరువుకు రంధ్రం పడి నీరు వృధాగా పోతున్న అధికారులు పట్టించుకోవడంలేదని పులిమామిడి రైతులు ఆరోపిస్తున్నారు, రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో ఉన్నటువంటి సోదమ్మ కుంట చెరువు గ్రామంలో ఉన్న పశువులకు దాహం తీర్చడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అలాగే చెరువు చుట్టుపక్కల ఉన్నటువంటి బోర్లకు సైతం ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది, చెరువుకు అలుగు శిథిలావస్థకు చేరడంతో కింద రంధ్రాలు పడి నీరు వృధాగా పోతున్న అధికారులు స్పందించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు, గత మూడు నెలల క్రితం సైతం ఇదే చెరువుకు రంధ్రం పడి నీరు వృధాగా పోతుంటే రైతులే ఆ రంధ్రాన్ని మూసి వేసుకున్నారు, అదే చెరువుకు మళ్ళీ రంధ్రం పడి భారీగా నీరు వృధాగా పోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు, ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి వృధాగా పోతున్న నీటిని అరికట్టాలని పులిమామిడి రైతులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

చౌదమ్మ కుంట చెరువు అలుగు శిథిలావస్థకు చేరడంతో నిత్యం నీళ్ళు వృధాగా పోతున్నాయి గత మూడు నెలల క్రితం సైతం ఇలాగే రంధ్రాలు పడి నీరు వృధాగా పోతుంటే రైతులమే ఆ రంధ్రాలను మూసి వేసుకున్నాము. మళ్లీ గత 15 రోజుల నుండి అలుగుకు రంధ్రం పడి నీరు వృధాగా పోతున్నాయి, వేసవి కాలంలో పశువులకు నీళ్లు దొరికేది ఇదే చెరువులో పశువులకు ఇబ్బంది లేకుండా అధికారులు స్పందించి అలుగుకు మరమ్మతులు చేయించాలి లేదంటే ఇరిగేషన్ ఆఫీస్ ముందు పులి మామిడి రైతులంతా కలిసి ధర్నా నిర్వహిస్తాం.

బట్టు ఆంజనేయులు పులిమామిడి రైతు

సోదమ్మ కుంట చెరువు సమస్య మా దృష్టికి వచ్చింది నీరు లీకేజీ అవడం వాస్తవమే గతంలోనూ నీరు లీకవ్వడం వల్ల సెక్రెటరీ తో చెప్పి మరమత్తులు చేయించాము. చెరువులో నీరు పెద్ద మొత్తంలో ఉండడం వల్ల మరమ్మతులు చేయడం ఇబ్బందికరంగా మారింది చెరువులో నీరు తగ్గేంతవరకు సాధారణ మరమ్మతులు నిర్వహించి నీరు పెద్ద మొత్తంలో తగ్గిన తర్వాత అలుగుకు లీకేజీలు లేకుండా పూర్తిస్థాయిలో మరమ్మతులు నిర్వహిస్తాం.

ఎం కే. అభీబుద్దిన్, ఇరిగేషన్ అధికారి, కందుకూరు మండల్

05 Dec 2024 - Page 10
www.nagaranijam.com

మహేశ్వరం డిసెంబర్ 07 (నగరనిజం) :చెరువులో నుండి నీరు వృధాగా పోతున్న వైనంపై కందుకూరు మండల్ ఇరిగేషన్ అధికారులు స్పందించారు, రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో ఉన్నటువంటి సోడమ్మ కుంట చెరువు అలుగు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో అక్కడక్కడా రంధ్రాలు పడి నీరు భారీగా వృధాగా పోతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు నగరనిజం దినపత్రికను సంప్రదించండితో "చెరువుకు రంధ్రం వృధాగా పోతున్న నీరు" అనే కథనం నగర నిజం దిన పత్రికలో ప్రచురించడంతో కందుకూరు మండల్ ఇరిగేషన్ అధికారి ఎంకే అభీబుద్దిన్ స్పందించారు, చెరువు అలుగు కు రంధ్రాలు పడి నీరు వృధాగా పోతున్నడంతో ఇరిగేషన్ సిబ్బందితో తాత్కాలిక మరమ్మతులు నిర్వహించి నీరు వృధాగా వెళ్లకుండా అడ్డుకట్ట వేశారు, దీంతో రైతులు ఇరిగేషన్ అధికారులపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు, బోరుబావులకు పశువులకు ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కరించినందుకు నగరనిజం దినపత్రికకు పులిమామిడి రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫాం హౌజ్‌కి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్



మెదక్ బ్యూరో/ నగర నిజం: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫాం హౌజ్ కి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారు హర్కర వేణుగోపాల్ ,ఇతర అధికారులుప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొనాలని ప్రభుత్వం తరుపున ఆహ్వానించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్..

# ఈనెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఘనంగా శ్రీ చౌడేశ్వరి మాతా విగ్రహ ప్రతిష్టా మహోత్సవం



కూకట్పల్లి/నగరనిజం : కూకట్పల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ చౌడేశ్వరి మాతా విగ్రహ ప్రతిష్టా మహోత్సవం ఈనెల తొమ్మిదోవ తేదీ నుండి 11వ తేదీ వరకు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 9వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఆలయంలో విశేషమైన పూజలు నిర్వహించి 11వ తేదీన అమ్మవారి ప్రాణప్రతిష్ట, బలిహరణ, పూర్ణాహుతి అన్నదాన కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధలతో జరపనున్నట్లు తెలిపారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, రాజకీయ ప్రముఖులు పాల్గొనబోతున్నట్లు పేర్కొన్నారు. 30 ఏళ్ల కృషి ఈనాటితో ఫలించిందని, ఆలయం ఇంత పెద్ద ఎత్తున నిర్మించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. మూడు రోజులలో భాగంగా జరిగే ఈ మహోత్సవ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యాదవ్ సంఘం సభ్యులు, కాలనీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. అమ్మ వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బత్తుల మల్లేష్ యాదవ్, మొగులపల్లి నర్సింగ్ యాదవ్, మహేందర్, మొగులపల్లి మల్లేష్ యాదవ్, చెరుకుల చంద్రయ్య, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్రంలో ప్రభుత్వ బాలుర.జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో 7 రోజు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్



మెదక్, బ్యూరో/ నగర నిజం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర.జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో 07 రోజు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమం ఏర్పాటుచేసి ప్రజా పాలన సాంస్కృతిక కళా ప్రదర్శనలు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ విన్యాసాలు, , నార్కోటిక్ మత్తు పదార్థాల నిర్మూలన , రవాణా, అగ్నిమాపక, జిల్లా గ్రామీణ అభివృద్ధి, మెప్మా స్టాల్స్ ఏర్పాటు చేయనైనది జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్,అదనపు కలెక్టర్ నగేష్,ఏఎస్పీ మహేందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న ఆరు గ్యారెంటీ పథకాలు క్షేత్రస్థాయిలో పగడ్బందీగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజా పాలన సంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం చేయడం జరిగిందన్నారు. మనకు నిత్య జీవితంలో కనిపించే రియల్ హీరోస్ మన తల్లిదండ్రులేనని ఎన్నో త్యాగాలు చేసి మన జీవితానికి పూల బాటలు వేయడానికి కృషి చేస్తారని, సినిమాలు వినోదాన్ని మాత్రమే చూపిస్తాయని నిత్యజీవితంలో మన తల్లిదండ్రులు చూపించిన మార్గంలో నడిచి మంచి విద్యా బోధన చేసుకొని ఉన్నత స్థాయిలో సమాజం మెచ్చుకునే పౌరులుగా యువత స్థిరపడాలని ఆకాంక్షించారు. మత్తు పదార్థాలపై యువత మరలకుండా పోలీస్ శాఖ చేసిన అవగాహన కార్యక్రమాలు అభినందనీయమన్నారు.జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం తోడ్పాటు అందించిందని 24 గంటలు ప్రజల రక్షణలో నిమగ్నమై పనిచేస్తున్నామని రోడ్డు ప్రమాదాలు నిర్మూలించేందుకు రక్షణ చర్యల్లో భాగంగా వాహన చోదకులకు పోలీస్ కళా జాతర ద్వారా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు, యువత చెడు వ్యసనాలకు బానిసలై మత్తు పదార్థాలు రవాణా, దొంగతనాలు వైపు మరలకుండా ఉన్నత చదువులు చదువుకుని సమాజంలో మంచి వ్యక్తిత్వం గల మనుషులుగా జీవించాలని ఆకాంక్షించారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ బృందాలు వివిధ విన్యాసాల చూపరు లను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని కలిసి ప్రజా పాలన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఆహ్వానించిన హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.



మెదక్ బ్యూరో/ నగర నిజం: సిద్దిపేట : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని కలిసి ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించిన హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారు హర్కర వేణుగోపాల్ , ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు..

# శ్రీశాంక్ ఫుడ్స్‌లో హోమ్ బేక్డ్ ఫుడ్ ఐటమ్స్ లభ్యం



కూకట్పల్లి/నగరనిజం : గాజుల రామారాంలో ప్రొపరైటర్ జగదీష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన శ్రీశాంక్ ఫుడ్స్ లో హోమ్ బేక్డ్ ఫుడ్ ఐటమ్స్ లభిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ జగదీష్ మాట్లాడటం మావద్ద సూచి శుభ్రతతో సరికొత్త రుచులతో ఆర్గానిక్ మిశ్రమాలతో తయారుచేసిన ఫుడ్ ఐటమ్స్ లభిస్తాయని అన్నారు. కుకీస్, స్నాక్స్, లడ్డులు, కప్ కేక్స్ ఎలాంటి కెమికల్స్ కానీ కలర్లు గాని కల్పకుండా గానుగ నూనెలతో, చిరు ధాన్యాలతో, ఆర్గానిక్ జాగరితో తాటి బెల్లంతో తయారు చేసిన ఫుడ్ ఐటమ్స్ లభిస్తాయని అన్నారు. ఎవరైనా ఆర్డర్ చేస్తే హోమ్ డెలివరీ సౌకర్యం ఉంటుందని, ఎలాంటి ఈవెంట్లకైనా ఎగ్జిబిషన్ చేస్తామని అన్నారు. ఎవరికైనా ఆర్డర్ కావాలని అనుకుంటే గూగుల్లో శ్రీశాంక్ ఫుడ్స్ టైప్ చేస్తే వివరాలు తెలుస్తాయని, ఫోన్ ద్వారా అయితే 8309789839 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# శబరిమల క్షేత్రాన్ని సందర్శించిన రాజేంద్రనగర్ కాంగ్రెస్ నేతలు

**శబరిమల తో పాటు తిరుమల తిరుపతి ఆలయాన్ని సందర్శించిన కాంగ్రెస్ నేతలు ప్రేమ్ దాస్ గౌడ్, జయప్రకాష్ తదితర స్వాములు**







రాజేంద్రనగర్, డిసెంబర్ 7(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని రాజేంద్రనగర్ నియోజకవర్గం చెందిన పలువురు కాంగ్రెస్ నేతల తో పాటు అయ్యప్ప స్వాములు బృందం పవిత్ర పుణ్యక్షేత్రం శబరిమల క్షేత్రాన్ని సందర్శించారు. ఈ మేరకు మణికంఠుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి, టీఎన్జీవోస్ కాలనీ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ నేత మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్, జయప్రకాష్ అలియాస్ జేపీ తదితర అయ్యప్ప స్వాములు, కాంగ్రెస్ నేతలు శంషాబాద్ విమానాశ్రయం నుండి కేరళ రాష్ట్రంలోని కొచ్చి విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన శబరిమల క్షేత్రానికి చేరుకున్న వీరు.... పంబా నదిలో స్నానం ఆచరించి హరిహర సుతుడిని దర్శించుకున్నారు. శబరిమల క్షేత్రం దర్శనం అనంతరం వీరు తిరుమల తిరుపతి ఆలయాన్ని సందర్శించారు. ఈ మేరకు జయప్రకాష్ తోపాటు ఇతర అయ్యప్ప స్వాములు, కాంగ్రెస్ నేతల బృందం కలియుగ దైవం తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

# వైస్ ఛాన్సలర్‌ను అభినందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్, డిసెంబర్ 7(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం (అగ్రికల్చర్ యూనివర్సిటీ) వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యను అభినందించారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. శనివారం నాడు యూనివర్సిటీ లోని ఆయన కార్యాలయంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యను మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్... ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఇటీవల అల్దాస్ జానయ్య ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీకి నూతన వైస్ ఛాన్సలర్ గా నియమితులయ్యారు. మరోవైపు వ్యవసాయ యూనివర్సిటీని సందర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను సిబ్బంది శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు.

# - నేడు రాల్లగూడలో బోనాలు -
# కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్

**పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించనున్న గ్రామస్తులు**

**బోనాల ఉత్సవాలను జయప్రదం చేయాలని కౌన్సిలర్ పిలుపు**






రాజేంద్రనగర్, డిసెంబర్ 7(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాల్లగూడ లో ఆదివారం నాడు (నేడు) బోనాల ఉత్సవం జరుగుతుందని స్థానిక కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ ప్రకటించారు. రాల్లగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన వేడుక ముగిసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో నూతన ఆలయంలో పోచమ్మ తల్లికి గ్రామస్తులంతా బోనాలను నైవేద్యంగా సమర్పించాలని కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ పిలుపునిచ్చారు. కోరిన కోర్కెలు తీర్చే పోచమ్మ తల్లికి ప్రజలంతా భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించాలని సూచించారు. మరోవైపు ఆదివారం నాటికి బోనాల ఉత్సవాన్ని పురస్కరించుకొని పోచమ్మ ఆలయం వద్ద విస్తృత ఏర్పాట్లు చేశారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE